నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్ బుధవారం 25, జూన్, 2025

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వాజేడు జూన్ 23 నవభూమి:-** పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెరుకూరు ఉప కేంద్రంలో లక్ష్మీపురం, సీతానగరం గ్రామాలలో పేరూరు ప్రాథమిక వైద్యాధికారి రాహిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి బీపీ,షుగరు, ఉన్నవారిని ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.గ్రామంలోని ప్రజలకు ఏదైనా తీవ్రమైన ఆరోగ్య సమస్య తలెత్తిన లేక అస్వస్థకు గురైన పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు వచ్చి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వర్షాకాల సీజనల్ పట్ల అప్రమత్తంగా ఉండాలని విష జ్వరాలు మరియు మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సురక్షితమైన నీటిని వేడిచేసి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలియజేశారు.మురికి నీరు ఉండకుండా ఆ నిల్వ ఉన్న నీటిలో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు వాడవని అలాగే కిటికీలకు తలుపులకు దోమలు ఇంట్లోకి రాకుండా మెస్సులు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, హెచ్ఓ తిరుపతి మరియు జయంతులాల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రత, భద్రత పాటిస్తామని టిజిఆర్ఎస్సి విద్యార్థినుల ప్రతిన



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** వ్యక్తిగత పరిశుభ్రత, భద్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తామని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని మిర్యాలగూడ మండలం అవంతిపురం తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం మిషన్ వాత్సల్య పథకంపై నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో ఐసీడీఎస్ పీఓ రేఖల మమత ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ రాధిక, డాక్టర్ హేమాంజలి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం రమణి, విద్యాశాఖ స్రవంతి మాట్లాడుతూ బాలికలకు చట్టాలు, సమస్యల, బాల్య వివాహాల, ఫోక్సు చట్టం, వ్యక్తిగత పరిశుభ్రత, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత, బోధన బోధనేతర సిబ్బంది, ఆశ్రిత ఎన్జీవో జి కవిత ,హెల్త్ ఏఎన్ఎం ఆర్.ప్రేమలత, ఎ.ప్రేమలత, అంగన్వాడీ టీచర్స్ అంజలీదేవి, మణెమ్మ, ఆశా వర్కర్ జి.రమణ, పి.ఆదిలక్ష్మి, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలకు వెళ్తున్న రైతుల బస్సులను జండా ఊపి పంపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్






**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** హైదరాబాద్ సచివాలయం సమీపంలో గల రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా పథకం అమలు చేసి రైతులకు పెట్టుబడి సాయమందించిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సంబురాలు కార్యక్రమానికి మిర్యాలగూడ ఎన్ఎస్పి రాజీవ్ స్టేడియం నుండి మంగళవారం ఉదయం బయలుదేరుతున్న రైతుల బస్సులను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిన అతితక్కువ సమయంలోనే దేశంలోనే మొట్ట మొదటి సారి 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వమని నిరూపించిందన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సాయంగా 9 వేల కోట్ల రూపాయలు అందించి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని మరోసారి నిరూపించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి. సైదానాయక్, ఎంఎఓలు, ఎఇఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి మంచి పౌరులుగా ఎదగాలి

### ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** కౌమార దశ నుండే మద్యం మత్తుకు దూరంగా ఉండి క్రమశిక్షణతో విద్యనభ్యసించి మంచి పౌరులుగా ఎదగాలని వాడపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ లు సూచించారు. మంగళవారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో లతెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహనతో పాటు నినాదాల పోటీ (స్లోగన్స్ పోటీ) లను వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు చెదిరిపోతాయన్నారు. డ్రగ్స్ అవశేషాలు కలిగిన పదార్థాలను స్వీకరించినట్లయితే శరీరం బలహీన పడిపోతుందని అవయవాలన్నీ పాడైపోయి మానసిక రుగ్మతలకు గురవుతారని ఉపాధ్యాయుల సూచనలు పాటించి జీవితాలలో సంపూర్ణ ఆరోగ్యం కలిగిన పౌరుడిగా ఎదగాలన్నారు. మద్యం, గంజాయి, కొకైన్, ధూమపానాలకు దూరంగా ఉంటూ విద్య వైపు దృష్టి సారించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరహరి, ఉపాధ్యాయులు బాబ్లా, ఆయాజ్ ఖాన్ పాల్గొన్నారు



## ఇరాన్‌పై అమెరికా
# అకారణ దాడిని ఖండించాలి

- ట్రంపుకు నోబుల్ కాదు యుద్ధపిశాచి బిరుదివ్వాలి
- సిపిఎం, సిపిఐ, ఎంసిపిఐయు
- ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం







**మిర్యాలగూడ నవభూమి జూన్ 24:-** ఇరాన్ పై అమెరికా దాడిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని యాద్గార్పల్లి గ్రామంలో నిరసన తెలిపి ట్రంప్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరాన్ లో అణుబాంబులు ఉన్నాయనే సాకుతో అమెరికా ఇరాన్ నిక్షేపాలపై, సంపదపై దాడులు చేస్తున్నదని ఆరోపించారు. అమెరికా ఇంటలిజెన్స్, నిఘా వర్గాలు స్పష్టంగా అణు బాంబులు లేవని చెప్పినప్పటికీ ట్రంప్ కావాలని, తన ఆధిపత్యం కోసం ఇరాన్ పై యుద్ధం చేస్తున్నదని విమర్శించారు. ట్రంప్ కు ఐక్యరాజ్యసమితి శాంతి నోబెల్ బహుమతి ఇచ్చిందని, కానీ అతనికి యుద్ధ పిశాచి బహుమతి ఇవ్వాలని ధ్వజమెత్తారు. ప్రపంచంలో ప్రస్తుత జరుగుతున్న పరిణామాలు చూస్తే మూడవ ప్రపంచ యుద్ధం వచ్చేలా ఉన్నదని చెప్పారు. యుద్ధాల వలన ప్రాణ, ఆస్తి, సంపద నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం వలన నిత్యవసర వస్తువులు, చమురు ధరలు పెరుగుతాయని వీటి ప్రభావం సామాన్యులపై పడుతుందని చెప్పారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాలను ఆపాలని, శాంతిని నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, ఎం.రవినాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు, బీభమ్మ, వరలక్ష్మి, పరశురాములు, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాదె పద్మ, గోవర్ధన,సిపిఐ ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ సయీద్, సిపిఐ మండల కార్యదర్శి అంజన్నపల్లి రామన్న, గ్రామ శాఖ కార్యదర్శి గువ్వల మట్టయ్య తాళ్లగడ్డ శాఖ కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి యాదగిరి, రాములు, నర్మదా, నర్సమ్మ, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ పాల్గొన్నారు

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- భీమన పల్లిలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు నాయకులు









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 24** గతంలో ఎన్నడు ఏ ప్రభుత్వం చేయలేనని విధంగా రైతు సంక్షేమం కోసం కట్టుబడి రైతు సంక్షేమ తన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పోచంపల్లి మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ,భారత లవ కుమార్ అన్నారు.పురపాలక కేంద్రంలో మంగళవారం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో రైతులకు రైతు భరోసా నిధులు విడుదల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ముఖ్య అతిథులుగా వారాజరి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం తో పాటు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా మారి వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని వారు తెలిపారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కానీ పనులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతున్నాయని వారు తెలిపారు. రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం రైతు రుణమాఫీ తో పాటు రైతు భరోసా అందిస్తూ వారి సంక్షేమం కోసం పాటుపడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల మయంగా గా మార్చిన తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజాపాలనే సంక్షేమంగా పనిచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి ప్రజలంతా కాంగ్రెస్ వైపు ఉండే ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా రైతు నేస్త కార్యక్రమాన్ని జయలాల్పురం రైతు వేదిక తో పాటు భీమనపల్లిలోని రైతు వేదిక మరియు పెద్ద రావులపల్లి రైతు వేదికల్లో నిర్వహించగా భీమనపల్లి రైతు వేదికలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని తిలకించారు. వీరితోపాటు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మరి నరసింహారెడ్డి, పి%ట%ఎసిఎస్ ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, మండల నాయకులు అంబరీష్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురివి వెంకటేష్ గౌడ్, మద్ది అంజిరెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ,మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, అనిరెడ్డి జగన్ రెడ్డి, చింతల శ్రీశైలం, మండల ,పట్టణ ప్రధాన కార్యదర్శిలు తోట శ్రీనివాస్, గునిగంటి వెంకటేష, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఈగ్యార సందీప్, కర్నాటి గణేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు సీత సుధాకర్, జింకల జై సూర్య, నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి, రేవల్లి యాదవ్, కుక్క స్వామి, కుక్క కుమార్, ఆకుల వెంకటేష్, తోట బాబు, కంటే లింగస్వామి, నక్క శ్రీనివాస్ రెడ్డి, మోడప్ అశోక్ గౌడ్,సంజీవ, దుద్యాల బాలకృష్ణ,మహిళా నాయకులు నీలమ్మ,మంజుల, కావ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ మండల
# ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఎందుకు ప్రకటిస్తలేరు

- ఇండ్ల విషయంలో జాప్యం ఎందుకు
- బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్

**మహాదేవపూర్, 24 జూన్ నవభూమి** మహాదేవపూర్ మండలంలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఎక్కడ అని బీజేపీ మండల అధ్యక్షులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు? రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ పక్క నియోజకవర్గంలో కేవలం ఎమ్మెల్యేగా ఉన్నవారే వారి నియోజకవర్గల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శెర వేగంగా జరుగుతుంటే మంథని నియోజకవర్గంలో మినిస్టర్ ఉన్న కూడా కనీసం ఇందిరమ్మ ఇండ్ల ఆమోదం జాబితా రాకపోవడం సిగ్గు చేటు అన్నారు.మహాదేవపూర్ మండలంకి 321 కేటాయించారు అందులో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకున్న ఎలకేశ్వరం గ్రామంలో 56 ఇండ్లు ఇస్తే ఇప్పటికి అక్కడ కేవలం 30 మందికి మాత్రమే ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చారు. మిగిలిన ఇందిరమ్మ ఇండ్లను ఎందుకు ఆపుతున్నారో మంత్రి స్పందించాలి అని అన్నారు.మహాదేవపూర్ గ్రామానికి 120 ఇల్లు ఇచ్చామని చెప్తున్నారు ఇస్తే ఎవరికి ఇచ్చారు ఆ జాబితా ఎక్కడుందో చెప్పాలని డిమాండ్ చేసారు. మా మహాదేవపూర్ మండల ప్రజలు అంటే ఎందుకు మీకు ఇంత చిన్న చూపు ఇక్కడి ప్రజలు మీకు ఓట్లు వేయలేదా అని మంత్రి శ్రీధర్ బాబును ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయమై ఎంపిడిఓని వివరణ కోరగా ఇందిరమ్మ కమిటీ ఫైనల్ చేసిన లిస్ట్ ని మంత్రికి పంపారు వారి దగ్గరి నుండి మాకు ఇంకా ఫైనల్ లిస్ట్ రాలేదు అని వారు చెప్పారని, మరి ఇండ్ల విషయంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారో మంత్రి స్పందించాలన్నారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున, ఇండ్ల లిస్ట్ ను ప్రకటించకుండా ఆపుతున్నారా అని ప్రశ్నించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి మహాదేవపూర్ మండలానికి కేటాయించిన 321 ఇండ్లకు గాను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎలకేశ్వరం గ్రామానికి మంజూరు చేసిన 56 ఇండ్లు పోగా మిగిలిన 265 ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెంటనే ప్రకటించి అర్హులైన వారికీ ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వాలని బీజేపీ మహాదేవపూర్ పక్షాన డిమాండ్ చేసారు. లేని యెడల అర్హులైన వారితో కలిసి మండల బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సాగర్ల రవీందర్, లింగంపెల్లి వంశీ, కొక్కు శ్రీనివాస్, దడిగేల వెంకటేష్ లు పాల్గొన్నారు.



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు
# కార్యకర్తలు సన్నద్ధం కావాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్






**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సన్నద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలోని ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిపిఎం నియోజవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్మాణంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తో కలిసి ఆయన బోధించారు. మధ్యాహ్నం జాతీయ మహాసభల ముసాయిదా తీర్మానంపై రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించడంలో విఫలమైందన్నారు. ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు సూచించిన కాలయాపన చేస్తుందని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఎర్రజెండా కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. సమస్యలతో పాటు వర్గ పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీ శాఖలను బలోపేతం చేయాలని కోరారు. కార్యకర్తలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు వ్యవహరించగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు, వరలక్ష్మి, పరశురాములు, రొండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులు లేక రెండేళ్ల క్రితం ప్రాథమిక పాఠశాల మూత

### నేడు పది మంది విద్యార్థులతో బడి గంట మోత



**మిర్యాలగూడ నవభూమి జూన్ 24:-** మిర్యాలగూడ మండలం రుద్రారం ప్రాథమిక పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు ఎవరు చేరక పోవడంతో మూత పడింది. మూత పడ్డ పాఠశాలలో పదిమంది విద్యార్థులు చేరడంతో పునఃప్రారంభమైంది, బడి గంట మోగింది. పది మంది విద్యార్థులతో మంగళవారం పాఠశాలను ప్రారంభించామని మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో నమోదు శాతం సున్నా ఉందని, ప్రస్తుతం విద్యార్థులు చేరడంతో పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించడం జరిగిందనీ ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించామని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కలిగి ఉన్నాయన్నారు. మంచి విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వేణుధర్, సిఆర్పి నరసయ్య, గ్రామ యువకులు, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు

## గంజాయి,మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన

**రామకృష్ణాపూర్-నవభూమి** గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై స్థానిక తవక్కల్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పట్టణ అదనపు ఎస్ఐ లలిత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వారి విద్యార్థి దశనుండే మత్తుపదార్థాల వలన ఏర్పడే దుష్ఫలితాల కోసం తెలుసుకోవాలనీ సూచించారు. వాటి బారినపడిన వారికీ మత్తుపదార్థాల వలన కలిగే నష్టాలను వివరించారు.పిల్లలు మత్తుపదార్థాల బారినపడకుండా తల్లితండ్రులు వారి పిల్లలపట్ల తీసుకోవలిసిన చర్యలు,ముఖ్యంగా యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా స్వీయనియంత్రణ ఎలా కలిగి ఉండాలనే అంశాలను వివరించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం కార్యక్రమాలు చేపట్టారు. గంజాయి, డ్రగ్స్ మత్తుపదార్థాలను సేవించడం, అమ్మడం లాంటి చట్టవ్యతిరేక పనులు చేయవద్దని విజ్ఞప్తి చేసారు.పోలీసులు ఉన్నదే ప్రజారక్షణ కోసమని,ప్రజలు కూడ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చెయ్యకుండా పోలీసులకు సహకరించాలనీ కోరారు.ఈ కార్యక్రమం ఏ ఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, బ్లూ కోల్ట్ సిబ్బంది సురేష్, సునీల్ తవక్కల్ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమం ప్రజా పాలన లక్ష్యం



**సిరిసిల్ల జూన్ 24 నవభూమి బ్యూరో** తంగళ్ళపల్లి మండల కేంద్రం లో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు నిర్వహణ ఈ సందర్భంగా మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.ప్రజా పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని రైతు భరోసాతో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడమే కాకుండా వర్షాలతో తడిసిన ధాన్యంతో సంబంధం లేకుండా ప్రతి గింజను కూడా కొనే లక్ష్యంతోని రైతులకు అండగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్,కెకె మహేందర్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే, సోనియాగాంధీ గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,పొన్నం ప్రభాకర్ గౌడ్,శ్రీధర్ బాబు మరియు మంత్రి వర్గ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మధ్యాహ్నం మండల కేంద్రం లో పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు.గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించామన్నారు 16వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించామని నేటికి 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తంగళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ అధ్యక్షులు ,యూత్ నాయకులు,అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో తొలిసారి మెగా జాబ్ మేళా - 1000కు పైగా ఉద్యోగ అవకాశాలు



**నర్సాపూర్-నవభూమి:** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీగా "మెగా జాబ్ మేళా" నిర్వహించబడుతుంది.ఈ మేళాలో 60 కంటే ఎక్కువ ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. ఇందులో 1000కు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అర్హతలు: ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్థులు అర్హులు.తేదీ: 29-06-2025, ఆదివారం సమయం: ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్థలం: సాయికృష్ణ గార్డెన్స్, వెల్దుర్తి రోడ్, నర్సాపూర్ పాల్గొనబోయే ప్రముఖ కంపెనీలు:NIIT, Tech Mahindra, Foxconn, Cognizant, Hetero, Aurobindo,Asian Paints , MedPlus, Paytm, ICICI Bank, SBI, IDBI Bank, Jio, Muthoot Finance, Shriram Finance, Just Dial, Big Basket, Ratna Deep, Team Lease మరెన్నో...ఈ కార్యక్రమం ద్వారా నర్సాపూర్ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ అవకాశాన్ని యువత నిరుత్సాహంగా వదులుకోకుండా తప్పకుండా ఉపయోగించుకోవాలి అని తలారి ప్రసాద్ నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గారు పిలుపునిచ్చారు.

## అమ్మ పేరుతో మొక్కలు పంపిణి



**సిరిసిల్ల జూన్ 24 నవభూమి బ్యూరో** జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నుండి జన్మదినం వరకు జరగబోయే కార్యక్రమాలలో బాగంగా నేడు మహిళా మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాల శ్రీమతి పల్లం అన్నపూర్ణ అధ్వర్యం లో సిరిసిల్ల పట్టణ కేంద్రంలో చేనేత విగ్రహం వద్ద అమ్మ పేరు తో మొక్కలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి కర్నే హరీష జిల్లా ఉపాధ్యక్షురాలు ఆసాని లావణ్య మరియు పండుగ మాధవి సిరిసిల్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వైశాలి కొనరావుపేట్ మండల మహిళా అధ్యక్షురాలు తీగల జయశ్రీ బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ కొంపల్లి రాజేందర్సిరిసిల్ల వంశీఅభి పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**పరిగి,జూన్ 24 ( నవభూమి)** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అని దోమ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ సమావేశంలో దోమ మండల కేంద్రంలో లోని పోలీసు స్టేషన్ లో పుట్టపహాఢ్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అని మెమొరాండం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దిర్సంపల్లి బందెయ్య, ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్, మోత్కూరు వెంకటేష్ , కొండాయి పల్లి రమేష్ , దొర్నల్ పల్లి శ్రీనివాస్,దోమ గణేష్ , ఐనాపూర్ లక్ష్మణ్, పాలెపల్లి శేఖర్, దోమ విజయ్ కుమార్,గొడుగొన్ పల్లి నర్సింలు,దోమ ప్రవీణ్ ,దోమ నరేష్ ,పాలేపల్లి శశి కుమార్, దిర్సంపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్

**వాంకిడి జూన్ 24 :** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో అలాగే ఖమ్మం జిల్లా వైరా మండలం సిరిపురం గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలపై దాడులు చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని భార తీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జత్వాన్ వద్ద విహారలో విలేకరుల సమావేశం నిర్వహించి పలువురు మాట్లాడారు. ఇలాంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాల్సి మహనీటిని అవమానించడం క్షమించరాని నిదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన ోభావా దెబ్బతీయటమే లక్ష్యంగా అగ్రవర్ణాల వారు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, సమతా సైనిక ం జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్, మండల భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్, రోషన్, మనోజ్, రమేష్, నూతన్ పాల్గొన్నారు.



## డ్రగ్స్‌తో నష్టాలపై

# విస్తృత ప్రచారం కల్పించాలి



**సిరిసిల్ల జూన్ 24 నవభూమి బ్యూరో** కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు వైద్య ఆరోగ్య శాఖ లోని కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఎస్పీ తో కలిసి సమీక్షించిన కలెక్టర్ జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ మహేష్ బి గీతే , సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు.జిల్లాలో కొంతమంది వస్త్ర పరిశ్రమ కార్మికులు మద్యానికి బానిసై అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఇలా జరగకుండా స్థానిక కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ను ఆదేశించారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ...లి జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు, ప్రజలకు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండిలి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు.ఐ ఏం అంటి డ్రగ్ సోల్జర్లి లిఅనే పోస్టర్ పై ఉన్న %ఖ=% కోడ్ ని స్కాన్ చేసి అందరూ ఐ ఏం అంటి డ్రగ్ సోల్జర్లి గా నమోదు చేసుకొని మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు.సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా దూరాక్రమణ విధానాలను ఖండించండి



**సిరిసిల్ల జూన్ 24 నవభూమి బ్యూరో** సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన ప్రపంచంలోని దేశాలపై అమెరికా చేస్తున్న దురాక్రమణ విధానాలను ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అన్నారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఇరాన్ పై అమెరికా చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ గారు మాట్లాడుతూ ప్రపంచంలో సహజ వనరులు ఉన్న దేశాలపైన ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధిపత్యం చలాయించడానికి అమెరికా నిరంతరం దాడులకు పాల్పడుతూ దురాక్రమణ విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు అందులో భాగంగానే ముందుగా ఇజ్రాయిల్ దాడులకు అండగా నిలిచి, ఇప్పుడు తానే నేరుగా రంగంలోకి దిగి ఇరాన్ పై దాడులు చేయడం యావత్ సమాజం వ్యతిరేకించాలన్నారు ఐక్యరాజ్యసమితి సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఇరాన్ అణు ఆయుధాలను తయారుచేస్తుందనడానికి ఎటువంటి ఆధారాలు లేవని స్పష్టంగా తేల్చినప్పటికీ కేవలం ప్రపంచంపై ఆధిపత్యాన్ని చలాయించడానికి తన ఆయుధాల వ్యాపారాన్ని విస్తరించడానికి పాల్పడే ఇటువంటి ఆక్రమణ విధానాలను అందరు వ్యతిరేకించాలన్నారు అమెరికా ఇజ్రయిల్ యుద్ధ కాంక్ష వల్ల ఇరాన్ చమురు రవాణాకు కీలకమైన హార్మోజు జలసందిని ఇరాన్ మూసివేయడం వల్ల ప్రపంచంలోని అనేక దేశాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నదని అన్నారు యుద్ధాల వల్ల ప్రపంచం వ్యాప్తంగా ప్రజల జీవనోపాదికి తీవ్ర విఘతం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు భారత రాజ్యాంగంలో కూడా స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో వలస వాద,సామ్రాజ్య వాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడే దేశాలకు అండగా ఉంటామని రాసుకున్నామని నూతన ఆర్థిక విధానాల ఫలితంగా భారతదేశం పై కూడా యుద్ధం ప్రభావం ఉంటుందని అన్నారు యుద్ధాల వల్ల దేశంలో నిరుద్యోగం పెరిగి పెట్రోల్ , డీజిల్ ధరలు పెరిగి దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని సొంతంగా ఏదుగుతున్న తృతీయ ప్రత్యామ్నాయ పేద దేశాలు మరియు సహజ వనరులు ఉన్న దేశాలపై సామ్రాజవాద అమెరికా దాడులను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి కోసం కమ్యూనిస్టులు చేసే పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , జవ్వాజి విమల , మల్లారపు అరుణ్ కుమార్ , కోడం రమణ జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు , సూరం పద్మ నాయకులు మిట్టపల్లి రాజమల్లు , సిరిమల్ల సత్యం , ఉడత రవి , జిందం కమలాకర్ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలను

# విజయవంతం చేయండి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్

**కాటారం,జూన్ 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభల కరపత్రం ను ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ జూన్ 29,30 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2010 అక్టోబర్ 9 న ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఏర్పడి గడిచిన 15 సవత్సరాలుగా ఆదివాసీలు, దళితులు,బడుగు బలహీన వర్గాలు,మహిళలు, మైనారిటీలు,విధ్యార్థులు, రైతులు,కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రధాన ఎజెండగా ఏర్పరుచుకొని వాటి మౌలిక పరిస్కారం కోసం పని చేస్తున్నది అని పేర్కొన్నాడు.ఈ గడిచిన కాలం అంతటా ఎక్కడ రాజి పడకుండా తెలంగాణ ప్రజా ఫ్రంట్ వ్యస్థాపకులు అమరులు ప్రజా యుద్ధ నౌక గద్దర్,ఆకుల భూమయ్య,పులి మామిడి మద్దిలేటి లాంటి ఆదర్శ నాయకులు నెలకొల్పిన విలువల పైన వారి ఆశయాలను కొంసాగించటం కోసం నిర్వీరామ కృషి చేస్తున్నదన్నారు.పాలక పార్టీలు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజల మౌలిక సమస్యలు పరిస్కారం చేస్తామని అధికారం లోకి వస్తున్నారని,ఒక్కసారి అధికారం చేతుల్లోకి వచ్చినాక వారి దోపిడీ స్వభావం బహిర్గత మౌతున్నది అని పేర్కొన్నాడు.ఈ రెండు నాల్కల ధోరణి పేద వర్గాల ప్రజలు అర్థం చేసు కొని సమస్యల పరిస్కారం కోసం పాలకులను ప్రశ్నిస్తే ప్రజలను సంఘ విద్రోహ శక్తులుగా,చిత్రీ కరించి ఈ పోరాటలకు మద్దతుగా వున్నా టిపిఎఫ్ లాంటి సంఘాలను చట్ట వ్యతిరేక సంస్థలుగా ప్రకటించి నిర్భందాన్ని కొనసాగిస్తున్నారు అని అన్నాడు.రాజ్యాంగం పరిధిలో పరిస్కారం కావాల్సిన ప్రజల మౌలిక సమస్యలు ఎందుకు ఇంత కాలంగా పరిశ్కారానికి నోచు కోలేదో పాలకులు ఆలోచించుకోవాలని,సమాజంలో దోపిడీ,అణిచివేత వున్నంతవరకు ప్రజా ఉద్యమాలు,ఉద్యమకారులు ఉంటారని పాలకులు గుర్తించుకోవాలన్నారు.టిపిఎఫ్ లాంటి సంస్థలు నిరంతరం ప్రజల వైపు నిలబడి నిత్యం ప్రజలతో వుంటాయని,ఇలాంటి సంఘాలను ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,కార్మికులు, విద్యార్థులు ఆధరించాలని పిలిపునిచ్చారు.ఈ నెల 29,30 తేదీలలో వరంగల్ పట్టణంలో జరుపు కోబోయే రాష్ట్ర 4 వ మహా సభలను వియవంతం చేయుటకు అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అంధిచి ముందుండాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లా ఉపాధ్యక్షురాలు కుడుమేత సరస్వతి,జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి,జిల్లా నాయకులు దారకొండ సూర్యశంకర్,అయిత బాపు,యువజన నాయకుడు అక్కల బాపు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్





**రామగిరి, జూన్ 24 నవభూమి న్యూస్:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేరుగా రైతు భరోసా (వ్యవసాయ పెట్టుబడి సహాయం) పథకం లబ్దిదారుల తో( రైతులతో) నేరుగా మాట్లాడే కార్యక్రమం దృశ్య శ్రవణమాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ప్రత్యక్ష ప్రసారం ను రత్నాపూర్,ఆదివారంపేట,సుందిళ్ల రైతు వేదిక ల లో రైతులు మంగళవారం వీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమ కు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణు రత్నాపూర్ రైతువేదిక హాజరుకావడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 9 రోజుల్లో 9000 వేల కోట్లు రైతు లకు వారి ఖాతాలకు జమచేయడం జరిగింది అని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్,మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓలు అరవింద్,నవీన్,మౌనిక లు,నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికే పీఎం జుగ




**వాంకిడి జూన్ 24 :**గిరిజన గ్రామాల అభివృద్ధి కోసమే పి ఎం జుగా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని వెలిగి గ్రామంలో పిఎమ్ జుగా పథకంపై గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గిరి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య, ఆరోగ్య, జీవనోపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వచ్ఛమైన నీరు, విద్యుత్, రోడ్ల కనెక్టివిటీ, మొబైల్ ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిపి ప్రత్యేక అధికారి శైలేందర్, గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నారాయణ మూర్తి, ఎస్ ఆర్ పి రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నితీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నల్ల శ్రీరామ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి జూన్ 24 :**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు తల్లి,దేవురుప్పల మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ అత్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సోమవారం హైదరాబాదులోని రామ్‌నగర్ ప్రాంతంలో మృతురాలి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**పరిగి,జూన్ 24 (నవభూమి)** కుల్క చర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసులు పెట్టాలని దోమ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ డిమాండ్ చేశారు. భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుని కోసం రాజ్యాంగం రాసిన బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి దేశ దిశ చూపెట్టిన మార్గదర్శకుడు మహనీయుడు అలాంటి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసేవారిని చాలా కఠినంగా శిక్షించాలి వారికి వేసే శిక్ష చూసి భయపడాలి విగ్రహాల జోలికి వస్తే ఇంత కఠినంగా శిక్ష ఉంటదని భయపడాలి ఇలాంటి వాళ్లు తప్పు చేస్తే రాజ్య ద్రోహులుగా దేశద్రోహులుగా గ్రామాల నుండి బహిష్కరించాలి అని అన్నారు.

# నూతన ఎస్సీ వర్గీకరణ గ్రూప్ సర్టిఫికెట్లు ఇవ్వాలి



**వీపనగండ్ల జూన్ 25 నవభూమి** ఎస్సీ వర్గీకరణ జరిగిన కూడా, నూతన రిజర్వేషన్ల ప్రకారం, ఎస్సీ గ్రూపులకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాదిగ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జీవో విడుదల చేసి ఎస్సీలను 3 గ్రూపులుగా చేశారు. మాదిగ, మాదిగ ఉపకులాలను గ్రూప్ 2 కు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వాలని అధికారులను కోరగా, తమకింకా ఎలాంటి గైడ్ లైన్స్ రాలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. 30 ఏళ్ల మాదిగల పోరాటం ఫలించి రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా జీవో విడుదల చేసినప్పటికీ, ఎస్సీ గ్రూపు సర్టిఫికెట్లు ఇప్పటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు ఇంకా గైడ్ లైన్స్ రాలేదని నిర్లక్ష్యం చేస్తే, రిజర్వేషన్ ఫలాలు కోల్పోవలసి వస్తుందని, సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేశామని పదే పదే చెబుతున్న సర్టిఫికెట్లు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంపై మండిపడ్డారు. ఇప్పటికే ఎంతో నష్టపోయిన మాదిగ, ఉపకులాలకు ఈసారి న్యాయం చేకూరుతుందన్న నమ్మకంతో ఉన్నప్పటికీ, అధికారుల తీరు వల్ల మరోసారి నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తక్షణమే మండల స్థాయిలో తహశీల్దార్ ద్వారా ఎస్సీ వర్గీకరణ గ్రూపు సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చూడాలని కోరారు.లేనిచో మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు తక్షణమే జారీ చేయాలి

## యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్



**కాటారం,జూన్ 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో గల ఐదు మండలాలలో ఇప్పటికి విద్యార్థులలకు కులం,నివాసం,ఆదాయం, ధృవీకరణ పత్రాలు సంబధిత తహసీల్దార్ లు ఆమోదించక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యార్థులకు అవసర మగు ధృవీకరణ పత్రాలు తక్షణమే అంద జేయాలని యూవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ డిమాండ్ చేశాడు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..భూభారతి సదస్సులు జరుతుండడం వల్ల సర్టిఫికెట్స్ ఇవ్వలేక పోయామని తహసీల్దార్ లు చెబుతున్నారు కాని ఈ నెల 20 తారీకుతో భూ భారతి రెవిన్యూ సదస్సులు ముగిసిన ఇంత వరకు సంబదిత తహసీల్దార్ లు విద్యార్థుల సర్టిఫికెట్స్ పై దృష్టి సారించికపోవడం శోచనీయం అని పేర్కొన్నాడు. ఇట్టి విషయం పట్ల ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నాడు. ఇటీవల ఎస్సి విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఉచిత పాఠశాలకు ధరఖాస్తు చేయాలిసినది ఉండగా సంబదిత తహసీల్దార్ లు సరియైన సమయానికి సర్టిఫికెట్స్ ఇవ్వక పోవడంతో చాల మంది పిల్లలు ధరఖాస్తు చేయలేదు అని పేర్కొన్నాడు.ఇందుకు నిదర్శనం తహసీల్దార్ ల నిర్లక్ష్యం కొట్టచ్చినట్లు కనబడుతుందని,ఇక నైనా సంబదిత తహసీల్దార్ లు వెంటనే స్పందించి పిల్లల ఉజ్వల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని త్వరగా సర్టిఫికెట్స్ జారిచేయాలనీ యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం





**మహాముత్తారం జూన్ 24 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం లో భాగంగా ఈనెల 16 నుండి 24 తేదీ వరకు తొమ్మిది రోజుల లోపల 9,000 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకుని జమ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం మీద రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహాముత్తారం మండలానికి రైతు భరోసా పథకం కింద 11357 మంది రైతులకు మొత్తం 17,04,90,267 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ కావటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గడ్డం అనుష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శివకృష్ణ, ప్రవళిక, శశివర్ధన్ మరియు మండలానికి సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# దైవ భక్తిని చాటుకున్న గణముక్కుల ఏకాంబరం



**కాటారం,జూన్ 24 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా జాతీయ రహదారి ప్రక్కన గ్రామ దేవత అయినటువంటి గోమారమ్మ దేవాలయం ఉంది. దేవాలయం చిన్నగా ఉండడంతో ఎవరూ పట్టించు కోవడం లేదు.చిన్నగా ఉన్నా కూడా గ్రామ దేవత గోమారమ్మ పవర్ ఫుల్ దేవత అని గ్రామస్థుల నమ్మకం.గ్రామ ప్రజలు ప్రతి రోజూ గోమారమ్మకు మొక్కలు చెల్లించుకుంటారు.కానీ దేవాలయానికి డోర్ లు లేకపోవడంతో పందులు,కుక్కలు చొరబడి చిందరవందర చేసేది. అది చూసిన శ్రీ లక్ష్మి ప్రసన్న మెస్ డోర్ అధినేత గణముక్కుల వెంకటకృష్ణ అలియాస్ ఏకాంబరం తక్షణమే స్పందించి తన స్వంత ఖర్చుతో మెస్ డోర్ ఫిట్టింగ్ చేశాడు.దైవ భక్తిని చాటుకున్న ఏకాంబరం ను గ్రామ ప్రజలతో పాటుగా పలువురు అభినందించారు.

# పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని యువకుడి మృతి



**మహాముత్తారం జూన్ 24 నవభూమి:** మహాముత్తారం గ్రామంలోని నేతకానిపల్లికి చెందిన మంతెన రంజిత్(15) అనే యువకుడు పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని మరణించడం జరిగింది. ఈ సంవత్సరం పదవ తరగతి పూర్తి అయినందున అతడికి డిఫెన్స్ లో పనిచేయడం చాలా ఇష్టంగా ఉండి దాని గురించి కరీంనగర్ లోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ నందు అడ్మిట్ చేయగా ఆ అకాడమీ వారు నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణ సాధించలేకపోయానని మనస్థాపానికి గురయ్యాడు. రంజిత్ బాధపడుతూ ఇంటికి వచ్చి తేదీ:23-6-2025 రోజున ఇంట్లో ఉన్న గడ్డి మందు త్రాగడు. వరంగల్ హాస్పిటల్ లో తేదీ:24-6-2025 వ రోజున మరణించడం జరిగింది. మృతుడి తండ్రి మంతెన రాజబాబు ఇచ్చిన పిటిషన్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నానని దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ బి.రాజయ్య తెలిపారు.

## చందనవెల్లి భూముల నష్టపరిహారంలో జరిగిన అవకతవకలపై

# విచారణ జరిపించాలి : మాజీ సైనికుడు కే ఎస్ రెడ్డయ్య

- ప్రభుత్వానికి మాజీ సైనికుడి వేడుకోలు
- 5 ఎకరాలకు 45 లక్షల నష్టపరిహారం చెల్లించాలి
- నష్టపరిహార చెల్లింపులలో అవకతవకలు
- తనకు రావలసిన నష్టపరిహారం







**చేవెళ్ల, ప్రతినిధి జూన్ 24 (నవభూమి):** దేశానికి సేవ చేసిన వ్యక్తి న్యాయం కోసం రోడ్డెక్కె పరిస్థితి ఏర్పడింది. దేశం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి రిటైర్డ్ అయినా మాజీ సైనికునికి ప్రభుత్వం నుండి న్యాయం దక్కడం లేదు. తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ పెద్దలకు చెప్పుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, రెవెన్యూ అధికారుల చుట్టూ కాలరిగేలా తిరిగిన పట్టించుకున్న నాధుడే లేదని మాజీ సైనికుడు కె ఎస్ రెడ్డయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి రెవెన్యూపరిధిలోని సర్వేనెంబర్ 190 లో ఈ మాజీ సైనికునికి అప్పటి ప్రభుత్వం 2005 లో 5 ఎకరాల భూమిని కేటాయించి అసైన్డ్ పట్టా ఇచ్చింది. గత ప్రభుత్వం కంపెనీల కోసం ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణలో భాగంగా రెడ్డయ్య భూమిని కూడా తీసుకుంది. అయితే ఈ భూములకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. నష్టపరిహారం చెల్లింపులో అవకతవకలు జరిగాయని, తనకు అందాల్సిన నష్టపరిహారం ఒక్క రూపాయి తనకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. గత ప్రభుత్వంలో తనకు జరిగిన అన్యాయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాను దేశానికి చేసిన సేవను గుర్తించి నా భూమి నాకు ఇవ్వాలని లేదా నష్టపరిహారమైన ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. చందనవెల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, తనకు అందాల్సిన నష్టపరిహారం బోగస్ పేర్లతో ప్రభాకర్ రెడ్డే తిన్నాడని ఆరోపించాడు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం పరిధిలోని చందన్వెల్లిలో సర్వే నెంబర్ 190లో 1181 ఎకరాల అసైన్ భూములను 2018లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్కు కోసం రైతుల నుండి ప్రభుత్వం భూములు తీసుకుంది. ఇందుకు ఒక్కో రైతుకు ఎకరాకు 9 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించింది. ఇక్కడే ప్రభుత్వ మోసపూరిత వ్యవహారం బయటపడింది. 5 ఎకరాలు ఉన్న రైతుకు 2ఎకరాలకు మాత్రమే నష్టపరిహారం ఇచ్చి పూర్తి భూమిని గుంజుకుంది. ఇలా 1100 ఎకరాల భూముల్లో ఇదే పరిస్థితి. ప్రభుత్వం రైతులకు ఇచ్చే నష్టపరిహారం లిస్టులో, అసలు రైతులకు బదులు అప్పటి ప్రభుత్వ నేతలకు అనుకూలమైన, అనుచరులు పేరు లిస్టులో చేర్చి అసలు రైతులకు అన్యాయం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ప్రభుత్వంపై రైతులు వ్యతిరేకత చూపి ఆందోళనలు,ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ పెద్దలను కలిసి తమకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. రావాల్సిన రావలసిన నష్టపరిహారం పూర్తి స్థాయిలో ఇవ్వకుండానే భూములను కంపెనీలకు అప్పగించారని ప్రభుత్వంపై రైతులు తిరుగుబాటు చేశారు. అయినా ప్రభుత్వం రైతులపై కనికరం చూపలేదు. చందనవెల్లి భూములలో అవకతవకలు జరిగాయని, మా భూములు మాకు కావాలని, లేదా నిష్పక్షపాతంగా నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. నష్టపరిహారం ఇచ్చామని చెప్పిన ప్రభుత్వం ఎక్కడ పూర్తిస్థాయిలో భూ నిర్వాసితులు (రైతులకు) అందలేదని, ఆ డబ్బులు స్థానిక నాయకులు, నకిలీ రైతుల పేర్లు చేర్చి డబ్బులు నొక్కేశారని వారు ఆరోపించారు. నష్టపరిహారం చెల్లింపులో అవకతవకలు జరిగాయని, బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆదివారం చందన్వెల్లి రైతులు నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ చందన్వెల్లి భూముల్లోని సర్వేనెంబర్ 190లో జరిగిన అవకతవకలపై నష్టపరిహారం అందలేదన్నారు.మాజీ సైనికునికి సైతం అందని నష్టపరిహారం..చందనవెల్లి గ్రామానికి చెందిన కేఎస్ రెడ్డయ్య (మాజీ జవాన్ )కు అప్పటి ప్రభుత్వం రెడ్డయ్య సేవలకు గుర్తించి 2005 లో చందనవెల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 190 లో 5 ఎకరాల భూమికి పట్టా ఇచ్చింది. ఇదిలా ఉండగా కంపెనీల కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణలో భాగంగా రెడ్డయ్య భూమి కూడా ప్రభుత్వం కంపెనిలకు కట్టబెట్టింది. దీనిపై రెడ్డయ్య ప్రభుత్వం నుండి తనకు రావాల్సిన నష్టపరిహారం ఒక్క రూపాయి కూడా అందలేదని, కానీ ప్రభుత్వం తన భూమిని తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రెడ్డయ్య విలేకరులతో మాట్లాడుతూ..తన భూమిలో (సారస్ హైజిన్ కంపెనీ) యాజమాన్యం దౌర్జన్యంగా తన భూమిలో భూమిపూజ చేశారని, ప్రశ్నించిన తనను కంపెనీ యాజమాన్యం బెదిరిస్తున్నారని రెడ్డయ్య తన ఆవేదనను వ్యక్తపరిచారు. ప్రభుత్వం దీనిపై పూర్తి విచారణ జరిపి నష్టపరిహార చెల్లింపులలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రెడ్డయ్య ఒక్కడే కాదు గ్రామానికి చెందిన రైతులు కిష్టయ్య గౌడ్ 3 ఎకరాల భూమికి 1 ఎక్కడకు మాత్రమే నష్టపరిహారం అందింది. అనంతం 3 ఎకరాలకు 1 మాత్రమే నష్టపరిహారం అందింది. రాంబాబు గౌడ్ 5 ఎకరాలకు 2 మాత్రమే నష్టపరిహారం అందింది. రైతులకు సగం భూములకు మాత్రం నష్టపరిహారం చెల్లించిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని పోరాటం చేస్తున్నారు చందనవెల్లి భూ నిర్వాసితులు.భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం.. నీరటి ఆంజనేయులు చందనవెల్లి భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఇండస్ట్రీ పేరుతో రైతుల నుండి బలవంతంగా 1200 ల ఎకరాల భూమి లాక్కుని కంపెనీలకు కట్టబెట్టిందని అన్నారు. తీసుకున్న భూములకు బదులుగా రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారంలో అవకతవకలు జరగాయని ఆరోపించారు. చందనవెల్లి లో జరిగిన ఎన్నికల పాదయాత్రలో గత ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాన్నికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూనిర్వాసితులకు న్యాయం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, గత ఎన్నికలలో తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట మార్చి గత ప్రభుత్వ అరచివేత ధోరణిని ప్రదర్శిస్తుందని రైతులు తీవ్రంగా మండిపడ్డారు. రైతులకు నష్టపరిహారం చెల్లింపులో స్థానిక నేతలతో రెవెన్యూ అధికారులు కూడా కుమ్మక్కయి రైతులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలంటూ రైతులు నిరసన చేపడితే ప్రభుత్వం పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టించిందని వాపోయారు. తమకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం చేస్తామని చందనవెల్లి భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు నీరటి ఆంజనేయులు, అనంతయ్య, రాంబాబు గౌడ్, కిష్టయ్య గౌడ్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**జయశంకర్ భూపాలపల్లి/మహాముత్తారం జూన్ 24 నవభూమి:** లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మినిస్టర్ క్వార్టర్స్ లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించారు. రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించగా వారం రోజుల్లో గిరిజన అధికారులను సమావేశ పరిచి సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. గిరిజన సంక్షేమ గురుకుల%శీ%లొ గత 24 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న 450 మంది నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని,12 నెలల జీతాలు అమలు చేయాలని ,450 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎవరైనా మరణిస్తే 40,000 వేల తక్షిణ ఆర్థిక సాయం అందించాలన్నారు. నాన్ టీచింగ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ 20 లక్షలు అందించాలని, నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులేషన్ చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. వివిధ శాఖల మంత్రులకు పలు సమస్యలను విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు తేజావత్ రాందాస్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధరావత్ కిషన్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జర్పుల రాజ్ కుమార్ నాయక్,ఖమ్మం మహిళా జిల్లా అధ్యక్షురాలు ధారావత్ జ్యోతిబాయ్ , ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి తేజావత్ స్వాతి భాయ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ శేఖర్ నాయక్, జరుకుల దసరు నాయక్, జరుపుల యేసు కుమార్, భూక్య గోపి నాయక్, బానోత్ దేవేందర్ నాయక్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర మాన్ సింగ్ నాయక్ లు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

- పాఠ్యపుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేసిన ఎంఈవో
- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగారి అరుణ కుమార్

**చేవెళ్ల, ప్రతినిధి, జూన్ 24 (నవభూమి ):**నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బెగారి అరుణ్ కుమార్అన్నారు.మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుక్స్ అమ్ముతున్నారన్న సమాచారంతో చేవెళ్ల మండల విద్యాధికారి పాఠశాలను తనిఖీ చేశారు.




పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పాఠ్యపుస్తకాలను సీజ్ చేయాలని పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు . ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వటంతో వెంటనే స్పందించిన మండల విద్యాధికారి పాఠశాలలోని పాఠ్యపుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ కుమార్ మాట్లాడుతూ.. ఎటువంటి అనుమతులు లేకుండా స్కూల్ లోనే అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని, సాధారణ నోట్ బుక్ మార్కెట్ లో రూ.50 ఉంటే, స్కూల్ అందించే నోట్ బుక్ రూ.100 అంతకంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, ఇది విద్యాశాఖ అనుమతులకు విరుద్ధమేనని, ఇందులో స్కూల్ లోగో లేదా బ్రాండ్ పేరు ఉంటుందని చెప్పి అధిక ధరను అమ్ముకుంటున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియక స్కూల్ యజమానం ఏది చెప్తే అదే నమ్ముతూ వేల రూపాయల ఫీజులు, పుస్తకాల పేరుతో దోపిడీ చేస్తు జేబులు ఖాలి చేస్తున్నారని కృష్ణవేణి స్కూల్ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు , ఎండి సమీర్ , మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు తేజ, చిరంజీవి, ఇర్ఫా, విష్ణు, మునీర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక




**కాటారం, జూన్ 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ లోని కాటారం,మహాదేవపూర్,మలహార్,మహా ముత్తారం,పలిమేల మండలాల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాటారం మండల కేంద్రం లోని బిఎల్ఎన్ గార్డెన్ లో జర్నలిస్టులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా అడప రమేష్ (10టీవీ),అధ్యక్షుడిగా పెండ్యాల రంజిత్ కుమార్ (వీ6 న్యూస్),ఉపాధ్యక్షుడిగా వీరమనేని సంపత్ రావు( మహా న్యూస్),ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షపిక్ హైమద్ (టీవీ5 న్యూస్),సహాయ కార్యదర్శిగా ములుకల రాజబాబు (సాక్షి టీవీ), కోళ్ల మహేష్ (ప్రైమ్ 9),కోశాధికారిగా షేక్ దీన్ మహమ్మద్ (రాజ్ న్యూస్), కార్యవర్గ సభ్యులుగా బత్తుల మహేష్ (హెచ్ఎం టీవీ),కీర్తి శ్రవణ్.(ఎన్ టీవీ),కొక్కు సాకేత్ (ఏబిఎన్ న్యూస్),బాసాని రాజబాబు (ఐ న్యూస్),కమిటీ సభ్యులుగా సయ్యద్ జమీల్ (టి న్యూస్),వేల్పుల వెంకటేష్ (టీవీ 9) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పెండ్యాల రంజిత్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని పేర్కొన్నాడు. ఈ ఎన్నికకు సహకరించిన కాటారం డివిజన్ లోని ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు.

# కాటారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్

**కాటారం,జూన్ 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రోజున రైతు సంబరాలలో బాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు సంబరాలు నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రశాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు,కొట్టే శ్రీహరి,గంగిరెడ్డి లచ్చిరెడ్డి,జక్కుల అజయ్,పిల్లమర్రి రమేష్,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి,రైతులు, రాజకీయ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## మంథని జేఎన్టీయులో ఘనంగా క్రీడాదినోత్సవం

**రామగిరి, జూన్ 24 నవభూమి న్యూస్:** మంథని జేఎనటియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం క్రీడాదినోత్సవం నిర్వహించారు. కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విజేతలకు ముఖ్యఅతిధిగా హాజరైన ప్రిన్సిపల్ బి విష్ణువర్ధన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ యూనివర్శిటీ అనుబంధ కళాశాలల్లో ఎక్కడా లేని విధంగా మంథని కళాశాలలో క్రీడా సౌకర్యాలు ఉన్నాయన్నారు. వీటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించు కోవడం లేదని, ప్రతి ఏటా ఆటలు ఆడే వారి సంఖ్య తగ్గుతూ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కళాశాలకు విచ్చేసిన వైస్ ఛాన్సలర్ అడిగిన వెంటనే మూడు షటిల్ బ్యాడ్మింటన్కు సింథటిక్ కోర్టులు, కబడ్డీకి సింథటిక్ రబ్బరు మ్యాట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బాలుర హాస్టల్కు జిమ్ పరికరాలు వచ్చాయని వీటిని త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. క్రీడా సౌకర్యాలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్యంగా -ఉండాలని సూచించారు. ఫిజికల్ డైరెక్టర్ పింగళి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిడి సునీల్ కుమార్, అధ్యాపక, నాన్ టీచింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలువురిపై కేసు నమోదు

**మహాముత్తారం జూన్24 నవభూమి:** మహాముత్తారం మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన ఆర్ల సుగుణ అనే మహిళ పైన అదే గ్రామానికి చెందిన రెడ్డి మౌనిక, రెడ్డి సంపత్, మద్ద లక్ష్మి అనేవారు భూమి విషయం పైన ఆర్ల సుగుణను ఇష్టం వచ్చినట్టు బూతులు తిట్టి చేతులతో కొట్టడం జరిగినదని ఆర్ల సుగుణ ఇచ్చిన పిటిషన్ పైన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయనైనదని ఎస్సై పి. మహేందర్ కుమార్ తెలిపారు.

## పాలకుర్తిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**

**పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి**



**పాలకుర్తి నవభూమి జూన్ 24** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 వేల కోట్లకు పైగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలకు జమ చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ వివిధ గ్రామాల రైతులతో కలిసి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జొన్న సోమిరెడ్డి,మొలుగూరి యాకయ్య,బొమ్మగాని భాస్కర్ గౌడ్,గాదెపాక భాస్కర్,అడ్డూరి రవీందర్ రావు,శ్రీనివాస్, బీసు లలిత,బండిపెల్లి మనమ్మ, బాలగాని యాకయ్య, గోనె మహేందర్ రెడ్డి,గుగ్గిళ్ల ఆది నారాయణ, బానోతు రమేష్,పెనుగొండ రమేష్,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నవారి కలలను సాకారం చేయాలే



**మహాముత్తారం జూన్ 24 నవభూమి:** పిల్లలను ఉన్నత స్థానంలో నిలిపేందుకు అనేక కష్టాలు ఎదుర్కొనే తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాముత్తారం మండలం వజినేపల్లి గ్రామ మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి కూతురు సౌమ్య ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కన్నవారి కష్టాలను గుర్తించాల్సిన బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని వైద్య వృత్తిలో అడుగుపెట్టే ప్రతి ఒక్కరు వైద్య వృత్తిని సేవా దృక్పతంతో చూడాలని, పేదవారికి సేవ చేయాలనే ఆలోచనతో అడుగు ముందుకు వేయాలని ఆయన సూచించారు. ఇటు కన్నవారి కలలతో పాటు పేదవారికి సేవ చేయడంలో ఆత్మసంతృప్తి ఉంటుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. మారుమూల ప్రాంతానికి చెందిన ఓ ఆడబిడ్డ ఎంబీబీఎస్ పూర్తి చేసుకోవడం గర్వించదగిన విషయమని ఆయన అన్నారు.

## కొండ్రపోల్లో రైతు సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు మేరకు రైతు ప్రభుత్వంలో గతమేన్నడు లేని విధంగా మొట్ట మొదటిసారి రైతు భరోసా పథకం కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతులకు పెట్టుబడి సాయం అందించి... రైతు ప్రభుత్వం అని మరోసారి నిరూపించి. తెలంగాణ రైతుల్లో సంబురాలు నింపిన సందర్భంగా పల్లె పల్లెన రైతు సంబురాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామ రైతు వేదికలో రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనీ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సిఎం సందేశాన్ని విన్నారు. అనంతరం రైతులతో కలిసి టపాసులు కాల్చి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం అంటే దండుగ కాదు, పండుగ అని నిరూపించేందుకు తెలంగాణలో రైతును రాజు చేసే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన అతితక్కువ కాలంలో దేశంలోనే మొట్ట మొదటి సారిగా 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి, రైతులకు పెట్టుబడి సాయంగా 9 వేల కోట్ల రూపాయలు అందించి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని మరోసారి నిరూపించిందని అన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ రైతులందరి పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.రామలింగయ్య, డి. స్కై ల్యాబ్ నాయక్, ఆవుల దేవేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు డి.రవితేజ, నాగునాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ ఎం.మాట్టారెడ్డి, ఇంచార్జి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.సైదనాయక్, నోడల్ ఆఫీసర్ హరిత, ఎఇఓ షఫీ, ఎటిఎం కృష్ణ, బిటిఎం గిరీష్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు





**కాటారం,జూన్ 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మంగళవారం రోజున సాయంత్రం కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడం పట్ల కాంగ్రెస్ నేతలు చౌరస్తాలో బాణాసంచా కాల్చి, సంబరాలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,వ్యవసాయ శాఖ మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి స్వీట్లు, మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనీ,ప్రతి హామీని నెరవేరుస్తుందని పేర్కొన్నారు.వర్షాకాలం పంటను దృష్టిలో ఉంచుకుని రైతులకు తక్షణ సహాయం కొరకు ప్రతి రైతుకు రైతు భరోసా పథకం కింద నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్,కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశ వర్ధన్ రావు,కొట్టే ప్రభాకర్, కొట్టే శ్రీహరి,పిల్లమర్రి రమేష్,కొట్టే జనార్దన్,గంగిరెడ్డి లచ్చిరెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రశాంత్,గోనె మహేష్,చీమల రాజు, చీర్ల తిరుపతి రెడ్డి,గంట దేవదాసు,తెప్పల దేవేందర్, చిన్నబాబు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలి

- చిన్నంబావి మండల జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణ సమస్యలను స్థానిక మంత్రి జూపల్లి పరిష్కరించాలి
- కొల్లాపూర్ రిలే నిరాహార దీక్షను అన్ని మండలాల జర్నలిస్టులు విజయవంతం చేయాలి
- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పేరుమాళ్ళ శ్రీనివాస్



**వీపనగండ్ల జూన్ 25 నవభూమి** రాష్ట్రం లో వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, గతంలో పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాలు మరియు ఇండ్ల సమస్యను పరిష్కరించాలని ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిన్నంబావి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెరుమాళ్ళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,,, కొల్లాపూర్ నియోజక వర్గంలో గత ప్రభుత్వంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను, ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు మండల కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న డబల్ బెడ్ రూమ్లు ల నిర్మాణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.అలాగే ఎలాంటి వేతనాలు ఆశించకుండా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల పైన చిన్న చూపు తగదని జర్నలిస్టులు కనిపించని నాలుగో సింహం లాంటి వారనీ అన్నారు.ప్రజా సమస్యలను నిత్యం ప్రపంచానికి చాటి చెప్పే జర్నలిస్టులు వారి సమస్య పరిష్కారంలో ప్రభుత్వాలు ఉదాసీనత ప్రదర్శిస్తున్నాయని ఆయన అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న జర్నలిస్టుల సమస్య పైన పలుసార్లు నాయకుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారానికి నోచుకోలేదని, అట్టి నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, పార్టీలకు అతీతంగా బుధవారం కొల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షను నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**సారంగాపూర్, నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లోజి నరసయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు భరోసా నిధుల జమా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రెండు పంటలకు రూ.12వేలను రైతు ఖాతాలో జమ చేసిందన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా ఆదుకుంటుం దన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.ఇదివరకే పనులు కూడా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రెండో విడత కూడా 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ప్రతి ఒక్కరికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీరవెల్లి రైతు వేదిక భవనంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వచ్చినప్పుడు ప్రొటో కాల్ పాటించలేదని నరసయ్య మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, హౌసింగ్ మినిస్టర్, ఇన్చార్జి మినిస్టర్ ఫొటోలను ఎందుకు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టకపోవడం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి విజ్ఞతకే వదిలేస్తామన్నారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, అడిగి పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బోజగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్ మహ్మద్, మాజీ అడెల్లి పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ వెంకట్ రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు విలాస్ రావు, నాయకులు అట్ల పోతారెడ్డి, మారుతి, నవీన్ రెడ్డి, ముత్యం రెడ్డి, లింగారెడ్డి, సత్యపాల్ రెడ్డి, లక్ష్మణ్, నారాయణ, భోజన్న, పోతారెడ్డి, జగదీష్, సత్యం, మసీద్, సుమన్, నర్సారెడ్డి, నారాయణరెడ్డి, మధుకర్, భూమారెడ్డి, పోతన్న, ప్రశాంత్, నాగారావు, చల్ల సాయన్న, లస్మన్న, రాము, శేఖర్, గంగన్న, మహేందర్, రాజేశ్వర్, ధన్సింగ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల కన్నెర్ర

**కెరమెరి, నవభూమి:** మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ అధికారులపై కెరమెరి మండల గిరిజనులు కన్నెర్రజేశారు. తాగునీటి ఎద్దడి తీర్చాలంటూ సోమవారం కెరమెరి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై జోడేఘాట్, పాట్నాపూర్, బాబేఝరి, శివాగూడ, పాటగూడ, పిట్టగూడ, కొలాంగూడ గ్రామాలకు చెందిన సుమారు వంద మంది గిరిజనులు బైఠాయించి ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు నెల రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్ల సరఫరా లేక ఎంతో గోస పడుతున్నామని, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారులకు ఇచ్చిన వినతిపత్రాలు, పత్రికల్లో వచ్చిన కథనాల ప్రతులను ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. జిల్లా అధికారులు స్పష్టమైన హామీనిచ్చే వరకు ఇక్కడి నుంచి కదలబోమని ఖాళీ బిందెలతో భీష్మించుక్కూర్చున్నారు. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో రహదారి కిక్కిరిసిపోయింది.దీంతో పోలీసులు సముదాయించే ప్రయత్నం చేసినా ఆందోళనకారులు పట్టువిడవలేదు. అనంతరం ఎస్ఐ మధుకర్ అంబులెన్స్ను ఆపకుండా వెళ్లనివ్వాలని కోరడంతో దారినిచ్చారు. అంబులెన్స్కు బదులు అదనపు కలెక్టర్ దీపక్ తివారీ వాహనమని గ్రహించిన గిరిజనులు అడ్డుపడి విన్నవించేందుకు ప్రయత్నించారు. కాని అదనపు కలెక్టర్ వాహనం ఆపకుండా వెళ్లిపోవడంతో వారు అసహనం వ్యక్తం చేశారు. మరింత ఆగ్రహంతో ప్రభుత్వం, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ విషయంపై ఎస్ఐ స్పందించి అధికారులతో మాట్లాడిస్తానని చెప్పగా.. 'సారూ నీ కాళ్మొక్తాం మాకు నీళ్లందేలా చూడాలె' అంటూ ఇద్దరు గిరిజనులు ఎస్ఐ కాళ్లపైపడి ప్రాధేయపడ్డారు. సమస్య తీవ్రతను గమనించిన ఎస్ఐ అధికారులతో న్యాయం జరిగిలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నాతో ఎంతో మంది ప్రయాణికులు రోడ్డుపై ఇబ్బందులు పడుతున్నారని శాంతించాలని కోరారు. వెంటనే అక్కడి నుంచి రాస్తారోకో విరమించి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన కొనసాగించారు. ఆ తర్వాత నీటి సరఫరా శాఖ ఏఈ విశ్వేశ్వర్ అక్కడికి చేరుకొని రేపటి నుంచి నీళ్లు సరఫరా కాకుంటే ట్యాంకర్లతోనైనా అందించేలా చూస్తానని స్పష్టమైన హామీనివ్వడంతో గిరిజనులు ఆందోళన విరమించారు. ఈ నిరసనలో బాబేఝరి రాయిసెంటర్ సార్మేడి మూట ఎల్లయ్య, మాజీ సర్పంచ్ మానిక్రావు, గిరిజన నాయకులు సుబాష్, గోపాల్, శ్రీనివాస్, కోండు, గుండా, రాజు, తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ బదిలీ



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ ను బదిలీ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ టికె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 126 మంది కమిషనర్ల బదిలీల్లో భాగంగా ఈ బదిలీ జరిగింది. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో జాయింట్ కమిషనర్ గా పని చేస్తున్న జీ. శ్రీనివాస్ ను మిర్యాలగూడకు బదిలీ చేశారు. ఆయన రెండు మూడు రోజులలో బాధ్యతలు చేపట్టనున్నట్టు తెలిసింది.యూసుఫ్ గత ఫిబ్రవరి 2024వరకు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ గా పని చేసి మిర్యాలగూడకు వచ్చారు. ప్రస్తుతం బదిలీపై వెళ్లిన యూసుఫ్ కు ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు. డైరెక్టర్ కు రిపోర్టు చేయనున్నట్టు తెలిసింది. బదిలీ అయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎండీ. ఇలియాస్, బిజెపి నాయకులు చిలుకూరు శ్యాం, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ రమేష్ నాయక్, ఎస్.ప్రవీణ్ లు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిఇఇ వెంకన్న ఉన్నారు.

## రేగులగూడెం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్



**కాటారం,జూన్ 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని రేగులగూడెం గ్రామ పంచాయతీ లోని రైతు వేదిక లో రైతు భరోసా సంబరాలలో బాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు అస్మా,దీపక్లు మరియు రేగులగూడెం క్లస్టర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహముత్తారం జూన్24 నవభూమి:** మహాముత్తారం మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలు కుటుంబాలను పరామర్శించారు. మీనాజిపేట గ్రామంలో పిల్లి లక్ష్మీ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. కోనంపేట గ్రామంలో కోరండ్ల ప్రమీలమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. వజీనపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ యువ నాయకులు జక్కు రాకేష్, మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల రాజిరెడ్డి, పలిమెల మండల అధ్యక్షుడు జువ్వాజి తిరుపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ హమ్మారిని తరిమి కొట్టాలి : ఎస్ఐ సాయిబాబు



**భీమదేవరపల్లి, నవభూమి:** సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని ముల్కనూర్ ఎస్ఐ నండ్రు సాయిబాబు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని మంగళ వారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రగ్స్కు వ్యతిరేకంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చచేసుకుంటుందని ఆవేదన చెందారు. ఒకప్పుడు ముఖ్య పట్టణాల్లో మాత్రమే ఈ సంస్కృతి ఉండేదని నేడు పల్లెల్లోకి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విస్తరించడం దురదృష్టకరమన్నారు. యువతను కాపాడుకోవాలంటే తల్లిదండ్రులు సైతం వారిపై నిఘా పెట్టడం అవసరమని భావించారు. గంజాయి, డ్రగ్స్ రహిత మండలంగా భీమదేవరపల్లి ని తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.